ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 28 : ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరి ష్కారం చూపాలని కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలె క్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశారు. కాటారం మండల కేంద్రానికి చెందిన పయ్యావుల పర్వతాలు తనకు 30 గేదెలు ఉన్నాయని, వాటి సంరక్ష ణకు ఉపాధి హామీ పథకం కింద క్యాటిల్ షెల్టర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నానని, ఏపీవో అంచనాలు తయారు చేసి పీడీ కార్యా లయానికి పంపించారని, ఇంత వరకు మంజూరు కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన దవాఖానలో సెక్యూరిటీ, పేషెంట్ కేర్, శానిటేషన్ సిబ్బందికి రెండు నెలలుగా వేతనం సరిగా రావడం లేదన్నారు. వేతనం రూ.15 వేలు కాగా రూ.11 వేలు మాత్రమే ఇస్తున్నారని, ఈపీఎఫ్, ఈఎస్ఐ కటింగ్స్

ప్రజాదివస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

గురించి అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదని కలెక్టర్‌కు వివరించారు క్రమం తప్ప కుండా ప్రతి నెలా వేతనాలు ఇప్పించేలా చూడాలని జిల్లా దవాఖాన సిబ్బంది వేడుకు న్నారు. తాడిచర్లకు చెందిన సోనా మరికొం దరు గ్రామంలో టీఎస్ జెన్కో 2010లో 49 ఇండ్లు తీసుకున్నదని, వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రెండేళ్ల క్రితం పరిహారం ఇచ్చా రని, కానీ మైనర్, మేజర్ పిల్లలకు పరిహారం ఇంకా ఇవ్వలేదని, వెంటనే ఇప్పించాలని కలె క్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిం చడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని తెలి పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజ యలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ప్రజా దివస్

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజాదివస్‌లో ఎస్పీ కిరణ్‌ఖరే ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమ స్యలను విని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 23 మంది బాధితుల నుంచి అర్జీలను స్వీక రించినట్లు చెప్పారు. వాటిని తక్షణ పరి ష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్సైలు, సీఐలకు ఫోన్ చేసి సమస్య స్థితి, పరిష్కారా నికి సూచనలు చేసినట్లు చెప్పారు.

గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ దివాకర

వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగురూరల్, అక్టోబర్ 28: ప్రజా వాణి వినతులను అధికార యంత్రాంగం దృష్టి సారించి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో 40 వినతులు రాగా ఆయన ప్రజల నుంచి స్వయంగా స్వీకరించి మాట్లాడారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించా లని అధికారులనను ఆదేశించారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌లో వినతుల స్వీకరణ

ఏటూరునాగారం, అక్టోబర్ 28: ఐటీడీఏ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన గిరి జన దర్బార్‌లో పీవో చిత్రమిశ్రా గిరిజనుల నుంచి వినతులు స్వీక రించారు. సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. తాడ్వాయి మండలం గంగారానికి చెందిన గడ్డం రాధిక, ఏటూ రునాగారం మండలం ఆకులవారి ఘనపూర్‌కు చెందిన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతిపత్రం అందించారు. ముల్లకట్టకు చెందిన చీల మౌనిక సీఆర్‌టీ ఉద్యోగం ఇప్పించాలని, యూనిఫాంలు కుట్టిన డబ్బులు ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపూర్‌కు చెందిన ఈసం సరిత, పెనుక లలిత కోరారు. ఇదే జిల్లాలోని కోమటిపల్లికి చెందిన భూక్యా చందర్ ల్యాప్‌టాప్ ఇప్పించాలని కోరారు. తాడ్వాయి మండలం లింగా లకు చ్రెందిన తొమ్మిది మంది రైతులు సాగునీటి ఎద్దడి నివారించేందుకు బోరు వెల్స్, విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. గోవిందరావుపేట మండలం బాలాజీ నగర్‌కు చెందిన అజ్మీరా శాంత, నునావత్ సమ్మక్క, లావుడ్య శారద డబుల్ బెడ్రూం ఇండ్ల ఫైనల్ బిల్లు ఇప్పించాలని కోరారు. టీఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం చేయాలని భూటారానికి చెందిన సోయం మానస, తాడ్వాయి మండలం కొండపర్తికి చెందిన ఈసం నీలమ్మ కోరారు. సుమారు 22 మంది గిరిజనులు వినతులను సమర్పించారు.

వినతులు స్వీకరిస్తున్న పీవో చిత్రమిశ్రా

సర్వేపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టో బర్ 28 : ఎలాంటి పొరపా ట్లకు తావులేకుండా సామా జిక, ఆర్థిక సర్వే చేసేందుకు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యా లయంలో సామాజిక ఆర్థిక సర్వే, ధాన్యం కొనుగోళ్లు, నవంబర్ 2న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు హనుమకొండలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకర ణ, తదితర అంశాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను సిద్ధం చేయాలన్నారు. మంగళవారం ఉదయం 9:30 గంట లకు ఐడీవోసీ కార్యాలయంలో పర్యవేక్షకులకు మాస్ట ర్ ట్రైనర్లతో శిక్షణ ఉంటుందని, తర్వాత పర్యవేక్ష కులు మండల స్థాయిలో సర్వేలో పాల్గొననున్న ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో మొత్తం 933 బ్లాకులు ఏర్పాటు చేశామని, ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మండల, గ్రామ స్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. నవంబర్ 2న ఉదయం 10 గంటలకు హనుమకొండ కలెక్టరేట్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు అన్ని వర్గాల సమగ్ర సమాచార సేకరణ ప్రక్రియపై నిర్వహించ నున్న ప్రజాభిప్రాయ సేకరణపై ప్రజలు, కుల సంఘాల నాయకులు, మేధావులు, సంచార జాతులు, ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ అధికారి కార్యాలయంలో వినతులు అందజేయాలని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని అభిప్రాయాలను తెలి యజేయాలని సూచించారు. వచ్చే వారం నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న నేప థ్యంలో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, పౌరసర ఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహ కార అధికారి వాలియా నాయక్, డీఆర్డీవో అవినాశ్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మంత్రి దుద్దిళ్లకు జెన్కో నిర్వాసితుల వినతి

మల్హార్, అక్టోంబర్ 28: తాడిచర్ల, కాపురం గ్రామా ల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ తరపున భూ నిర్వాసితులు మంత్రి శ్రీధర్‌బా బును సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. డేంజ ర్ జోన్‌లో ఉన్న తమ గృహాలను తీసుకొని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నా రు. సంస్థ గతంలో తమ ఇండ్లను సర్వే చేసి నంబర్లు వేశారని, ఓపెన్ కాస్ట్ ప్రారంభమై ఏడేళ్లు గడుస్తున్నా తమను పట్టించుకోవడంలేదన్నారు. బ్లాస్టింగ్‌లతో ఇండ్లు బీటలు వారుతున్నాయని, ఒకటి రెండు ఇం డ్లు నేలమట్టమైనట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బ్లాస్టింగ్ తర్వాత వచ్చే గ్యాస్ దుర్వాసనతో అనారో గ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయి ఉపాధికి దూరమయ్యామని, జెన్కోలో ఉద్యోగాలు ఇప్పించాలన్నారు. ఏఎమ్మార్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జెన్కో భూ నిర్వాసి తుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసా రపు రవి, కార్యదర్శి తాండ్ర సంతోష్ కుమార్, సభ్యులు పులిగంటి శారద, ఇందారపు ఎల్లయ్య, ఇందారపు రాజపోచయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 28 : తెలంగాణ ఉద్యమ కారులను రాష్ట్ర సాధకు లుగా గుర్తించి ఆదుకోవా లని ఫోరం జిల్లా అధ్య క్షుడు యాదండ్ల గట్టయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్య మకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే నెరవేర్చాల న్నారు. ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు లతో పాటు పింఛన్లు, సంక్షేమ పథకాల్లో 10 శాతం వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. జార్ఖండ్ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పింఛన్లు, బస్, ట్రైన్ పాస్‌లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎద్దు పుష్పలత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాపెల్లి శారద, నాయకులు జీ పద్మావతి, బొమ్మె రాజేశ్వరి, ప్రసన్న, ఐలక్క, రజిత, ప్రమీల పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గట్టయ్య యాదవ్

జాతీయస్థాయి విద్యా సదస్సుకు రామయ్య..

ములుగురూరల్, అక్టోబర్ 28: ములుగు మండలం అబ్బాపురం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయుడు కందాల రామయ్య 'ఆధునిక మేథోప్రకృతి పరిమాణంలో భారతీయ జ్ఞాన వ్యవస్థల మూలాల పునరుద్ధరణ, వివరణ' అనే జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. సోమవారం నుంచి 30 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యావిభాగం, పీజీఆర్ఆర్సీడీఈ, ఓయూ, ఈఎం ఆర్‌సీ, ఓయూ సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. రామయ్య మాట్లా డుతూ ఈ పత్రం భగవద్గీతలోని ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక, మానసిక శాస్త్ర సిద్ధాం తాలతో అనుసంధానించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ములుగు డీఈవో పాణిని, కేయూ మనోవిజ్ఞాన శాస్త్ర అధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పారిపల్లి శంకర్, అబ్బాపురం పాఠశాల హెచ్ఎం భాస్కర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు రామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

గైర్హాజరైన సింగరేణి ఉద్యోగులకు కౌన్సెలింగ్

గణపురం, అక్టోబర్ 28 : ఓసీ-3 ప్రాజెక్టులో పనిచేస్తున్న గైర్హాజరైన సింగరేణి ఉద్యోగులకు సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. జీఎం హబీబ్ హుస్సైన్ ఆదేశాల మేరకు కౌన్సెలింగ్‌ను మేనేజర్లు భానుప్రసాద్, రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతర హాజరు అవసరాన్ని ఉద్యోగులకు వివరించడంతో పాటు, క్రమంగా గైర్హాజరవుతూ సంస్థ పనితీరును ప్రభావితం చేస్తున్న ఉద్యోగులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయించారు. క్రమం తప్పకుండా విధులకు హాజరు కాని ఉద్యోగులపై సంస్థ కఠిన చర్యలు తీసు కునే అవకాశం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, యూనియన్ నేతలు శంకర్, రాజేశ్, పీవోఏ కిరణ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

టేకుమట్ల/ కాటారం, అక్టోబర్ 28: టేకుమట్ల, కాటా రం మండలాల్లోని ఎంపేడు మానేరు వాగు, విలాసాగర్ మానేరు నది నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సోమవా ర పట్టుకున్నట్లు ఎస్సైలు ప్రసాద్, అభినవ్ తెలిపారు. టేకు మట్లలో ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి, యజమాని ఉడుత వెంకటేశ్వర్లు, డ్రైవర్ శ్రీపతి అభిలాష్‌పై కేసు నమోదు చేయ గా, కాటారంలో ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సైలు చెప్పారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాజబాబు

కాటారం, అక్టోబర్ 28 : బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడిగా కాటారం గ్రామానికి చెందిన బొడ్డు రాజబాబు నియమితులయ్యారు. కాటా రం మండలాధ్యక్షుడిగా ఉన్న ఆయనను నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి వరికిల్ల మల్లేశ్, జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, కోశాధికారి నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాం పెల్లి బాబు నియామకపత్రం అందించారు. తన నియా మకానికి సహకరించిన పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయ కులకు రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడిగా రాజు

ములుగురూరల్, అక్టోబర్ 28: బీసీసమాజ్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా వేములపెల్లి రాజును రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశా రు. సోమవారం ములుగులో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆశా డపు దేవేందర్ రాజుకు నియామకపత్రం అందజేశారు. బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాడుతానని, తనపై నమ్మకంతో నియమించినందుకు రాజు ధన్యవాదాలు తెలిపారు. సంఘ నాయకులు వేములపెల్లి భిక్షపతి, కొత్త పెల్లి బాబురావు, రమేశ్, శరత్, చిరంజీవి ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 28 : మండలం లోని ఉప్పేడు వీరాపురం గ్రామ శివారుల్లో గుడుంబా స్థావరాలపై సోమవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడు లు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ రామకృష్ణ కథనం ప్రకా రం.. వీరాపురం గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి బెల్లం పానకం, డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా విక్రయిస్తున్న నాగలక్ష్మిని అదుపులోకి తీసు కొని తహసీల్దార్ లక్ష్మీరాజయ్య ఎదుట బైండోవర్ చేసి నట్లు చెప్పారు. దాడుల్లో వీరన్న, నాగరాజు పాల్గొన్నారు.

పారదర్శకతతో కర్తవ్యాన్ని కొనసాగించాలి

సింగరేణి భూపాలపల్లి జీఎం హబీబ్ హుస్సేన్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 28 : అన్ని సమ యాల్లో సంపూర్ణ సమగ్రత, పారదర్శకతతో కర్త వ్యాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని సింగరేణి భూపాలపల్లి జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్ అన్నా రు. సోమవారం జీఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2024 కార్యక్రమం నిర్వ హించగా జీఎం హాజరై కార్యాలయ సిబ్బందితో సమ గ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంవత్సరం 'సమగ్రత సంస్కృతి- దేశ పురోభివృద్ధి' అరు అంశంపై వ్యాసర చన పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో ఎస్‌వోటుజీఎం ఎస్ కవీంద్ర, కేటీకే-1 గ్రూ ప్ ఏజెంట్ టీ వెంకటరమణ, ఏజీఎం ఐఈడీ జ్యోతి, డీవైజీఎం సురేఖ, ఐఈడీ ఆఫీసర్ వసంత్, పర్సనల్ మేనేజర్ కే మారుతి, ఎస్ఈ పర్చేస్ ప్రదీప్, ఏఐటీ యూజీ యూనియన్ ప్రతినిధి శ్రీనివాస్, ఐఎన్‌టీ యూసీ యూనియన్ ప్రతినిధి రాజేశ్ పాల్గొన్నారు.

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న జీఎం హబీబ్ హుస్సేన్

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ల ముట్టడికి విద్యార్థుల యత్నం

అడ్డుకున్న పోలీసులు

ములుగురూరల్, అక్టోబర్ 28 : పెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో విద్యార్థులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. ములుగు డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీ తీసి బండారుపల్లి రోడ్డులోని క్యాంపు కార్యాలయానికి వెళ్తుండగా పీఆర్ ఆఫీస్ వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో విద్యార్థు లు అక్క డే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిరిపల్లి జీవన్, టీఎల్ రవి మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ప్రైవేట్ యాజమాన్యాలకు డబ్బులు కట్టి పొం దుతున్నారని, దీంతో పై చదువులకు వెళ్లలేని పరిస్థితి ఉందని తెలిపారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాల ర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయా లని డిమాండ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ, అరుణ, శ్రావణ్, మండల కార్యదర్శి కోగిల బార్గేశ్వర్, భరత్, వంకా యల రంజిత్, పోరిక రాములు, నరేశ్ పాల్గొన్నారు.

భూపాలపల్లిలో..

భూపాలపల్లి రూరల్ : విద్యార్థుల సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులుఅ నేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుమాస నరేశ్, జిల్లా కమిటీ సభ్యులు గాంధీ, రామ్‌చరణ్, పాల్గొన్నారు.

బారికేడ్ల వద్ద బైఠాయించి ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

నేటి నుంచి జోనల్‌స్థాయి క్రీడోత్సవాలు

ఏటూరునాగారం, అక్టోబర్ 28: వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పరి ధిలోని గిరిజన సంక్షేమశాఖ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు జోనల్ స్థాయి క్రీడాపోటీలు ఏటూరునాగారంలోని కు మ్రంభీం స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీడీ పోచం సోమవారం తెలిపారు. ఈ క్రీడల్లో రాష్ట్రస్థాయికి వచ్చే నెలలో జరిగే క్రీడలకు ఎంపిక చేస్తారన్నారు. అధికారులు, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు ఏర్పాట్లు చేపట్టారు.

పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

గణపురం, అక్టోబర్ 28 : డీఎంఎల్టీ, డీఈసీజీ పారామెడికల్ కోర్సులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ మెడి కల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. WWW.TGMPB.TELANGANA.GOVT.INలో చూసుకోవచ్చ న్నారు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారంతో పాటు అర్హత గల స్టడీ సర్టిఫికెట్లు, కులం,ఆధార్ కార్డు, స్వీయ ధ్రువీకరణ పత్రాలను జతచేసి కళాశాలలో అంద జేయాలని సూచించారు.

29న స్పెషల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 28 : జిల్లాలో డీఎస్సీ-2024 స్పెషల్ ఎడ్యు కేషన్ ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌కు ఎంపికైన అభ్యర్థులకు అక్టోబర్ 29 (మం గళవారం) ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని డీఈవో ముద్దుమల్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1:3కి సెలక్ట్ అయి ఫోన్, మెసేజ్ వచ్చిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, 2 సెట్ల జిరాక్స్ గెజిటెడ్ అధికారి సంతకం, 2 పాస్ ఫొటోస్‌లతో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు రావాలని సూచించారు.

ఫౌండేషన్ శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

ఏటూరునాగారం, అక్టోబర్ 28: ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన అభ్యర్థులకు నిర్వహించనున్న ఫౌండేషన్ కోర్సుల శిక్షణ దరఖాస్తుల స్వీకరణ గడువు వచ్చే నెల 3 వరకు పొడిగిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా ఒక ప్రకటనలో తెలి పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం శిక్షణ ఇచ్చేం దుకు దరఖాస్తులను గిరిజన అభ్యర్థుల నుంచి స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేం దుకు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 8374417424, 9441003400 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వారాంతపు సంతలను బహిరంగ వేలం వేయాలి

కృష్ణ కాలనీ, అక్టోబర్ 28: మున్సిపాలిటీ పరిధిలోని వారాంతపు సంత లను బహిరంగ వేలం వేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలు కటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. భూపాలపల్లి, జంగేడు, కాశీంపల్లిలో జరిగే సంతలను, పట్టణంలోని గంప చిటీలను వేలం వేయాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు రాజయ్య తెలిపారు. స్పందించిన ఆమె సంబంధిత అధికారు లను సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు ఆయన చెప్పారు. టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేశ్ మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శీల పాక హరీశ్‌మాదిగ, మండల నాయకుడు సాంబయ్య మాదిగ పాల్గొన్నారు.

దేవునిగుట్ట పనుల పరిశీలన

ములుగురూరల్, అక్టోబర్ 28: ములుగు మండలంలోని కొత్తూరు శివా రులో దేవునిగుట్ట పనులను సోమవారం డీఎఫ్‌వో రాహుల్‌కిషన్ జాదవ్, ఎఫ్ ఆర్వో డోలి శంకర్‌తో కలిసి పరిశీలించారు. ఫారెస్టుశాఖ ఆధ్వర్యంలో గుట్టపై పురాతన ఆలయానికి చేరేందుకు నిర్మించిన మెట్ల మార్గాన్ని పరిశీలించి మాట్లా డారు. గుట్ట కింది నుంచి ఆలయం వరకు మెట్ల పనులు పూర్తయ్యాయని, ప ర్యాటక పరంగా ఆలయ పరిసరాలను అభివృద్ధి చేసి ట్రెక్కింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో కలెక్టర్‌తో ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కిషన్‌రావు ఉన్నారు.

గ్రామాల్లోకి మార్షల్ ఆర్ట్స్‌ను తీసుకెళ్లాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 28 : జిల్లాలో ప్రతి గ్రామానికి మార్షల్ ఆర్ట్స్‌ను తీసు కెళ్లాలని సీనియర్ కరాటే మాస్టర్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా ఆల్ స్టయిల్స్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమినార్ క్యాంపు నిర్వహించారు. సెమినార్‌కు 15 మంది మాస్టర్లు హాజరయ్యారు. జిల్లాలో మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాలలో క్రీడాకారులను తయారు చేయాలని చర్చించినట్లు మాస్టర్ తెలిపారు. కరాటే, కుంగ్ ఫూ, టైక్వాండో సీని యర్ మాస్టర్లు కే మహేశ్, కే దిలీప్, అశోక్, శ్రీధర్, తిరుపతి, చందు, కుమా రస్వామి, భీంరాజు, శ్యామ్, రాజబాపు, రజినీకాంత్, శ్రావణి పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధిని మరిచిన ప్రభుత్వాలు

టేకుమట్ల, అక్టోబర్ 28 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచాయని బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ